సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 18, ఆగస్టు 2024 పేజీలు - 8

# హెూమం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమ శాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన.

# రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రైతుబడి ఆధ్వర్యంలో నిర్వహించిన "వ్యవసాయ ప్రదర్శన" కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు












**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో రైతుబడి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య హాజరయ్యారు. వ్యవసాయ పెట్టుబడులు తగ్గించి దిగుబడి పెంచుకున్నప్పుడే రైతుకు వ్యవసాయం లాభసాటి అవుతుందని తెలిపారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎట్టి పరిస్థితులలో రైతులకు ఆగస్టు 15లోగా 2 లక్షల రూపాయలలోపు రుణమాఫీ చే స్తామని ప్రకటించడమే కాకుండా రుణమాఫీ చేసి చూపించామన్నారు. మొదటి విడత ఆరు లక్షల మంది 0-1 లక్ష రూపాయలలోపు ఋణాలున్న రైతులకు 6000 కోట్ల రూపాయలు, రెండవ విడత 0 నుండి లక్షన్నర లోపు రుణాలు ఉన్న ఆరు లక్షల మంది రైతులకు 6000 కోట్లు, ఆగస్టు 15 న 0 నుండి 2 లక్షల రూపాయల లోపు రుణాలున్న రైతులకు 6000 కోట్లు మొత్తం 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. రేపటినుండి రెండున్నర లక్షల రూపాయల వరకు రుణాలు ఉండి 2 లక్షలకు మించి ఉన్న మొత్తాన్ని రైతులకు బ్యాంకులకు వెంటనే చెల్లించినట్లయితే రెండు లక్షలను ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని తెలిపారు. అలాంటి ఖాతాలు రాష్ట్ర వ్యాప్తంగా మరో 10 నుండి 12 వేలు ఉన్నట్లు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని ప్రకటించే ముందు మిగతా 2లో

# చేసేదే చెప్తాం - చేప్పిందె చేస్తాం

- ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకేసారి 2 లక్షల రైతు రుణ మాఫి చేసినాము
- రైతన్నలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- రెండు లక్షల పైన బ్యాంకులో రుణ ఉంటే మిగతా అమౌంట్ కట్టిన తర్వాత రెండు లక్షలు జమ అవుతాయి
- అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి 2 లక్షల రూపాయల రుణ మాఫి వర్తింపు
- నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : చేసేదే చెప్తాం - చెప్పిందే చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి స్వాతంత్ర్య భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతులకు 2 లక్షల రుణ మాఫి చేసి చూపించాం అని రాష్ట్ర నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కోదాడలో కాశినాథం పంక్షన్ హాల్ నందు కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలకి సంబంధించి రెండు లక్షల రైతు రుణ మాఫి పై రైతులకి సందేహాలను నివృత్తి చేయుటకు నిర్వహించిన సమావేశం లో కోదాడ శాసన సభ సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పాల్గొన్నారు. ఎవరికైనా రుణ మాఫి కాకపోతే సంబంధిత ఏఈఓలను, మండల వ్యవసాయ అధికార్లను కలిసి మీ ఆధార్ కార్డు నెంబర్లు ఇచ్చి పరిశీలించుకోవాలని మంత్రి తెలిపారు. 2 లక్షల రుణం వరకు రైతుల పక్షాన ప్రభుత్వమే బ్యాంక్ లకు కడుతుందని, 2 లక్షల కి ఎక్కువ రుణం ఉంటే ఎక్కువ ఉన్నది రైతు కట్టిన వెంటనే ప్రభుత్వం 2 లక్షలు బ్యాంక్‌లో వేస్తుందని, రుణ మాఫి కానీ వారు, రెండు లక్షల పైన ఉన్న వారు ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ని చూసుకొని అధికారులను కలవాలని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి 2 లక్షల రూపాయల రుణమాఫి చేస్తాం అని ఎ రైతు అధైర్య పడవద్దని ఈ సందర్బంగా మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో 3 విడుతలలో ఎవరికైనా రుణ మాఫి కాకపోతే క్లస్టర్‌లో ఏఈఓలు,మండలంలో ఏవోలు అందుబాటులో ఉంటారని వారికి లాగిన్ లు ఇవ్వటం జరిగిందని, మీ ఆధార్ కార్డు నెంబర్ చెప్పితే సంబంధిత లోన్ వివరాలు తెలియపరుస్తారని అవసరం అయితే ప్రింట్ కూడా ఇస్తారని కలెక్టర్ తెలిపారు. రుణ మాఫి వ్యక్తుల వివరాలు తప్పుగా నమోదు అయి ఉంటే వారికి మాఫి కాలేదని వాటిని సరిచేసుకోవచ్చు అని కలెక్టర్ అన్నారు. కొంత మంది రైతుల వివరాలు నమోదు కాలేదని, ఆధార్ కార్డు నెంబర్లు మిగతా 2లో

# స్వర్ణగిరిలో వసంతోత్సవ సేవలు



భువనగిరి మేజర్‌న్యూస్ఃశ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఉదయం 10గంటల నుండి 10గంటల వరకు ఆలయ అర్చకులు నవకలశాలతో శని వారపు వసంతోత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.ఓం నమో వెంకటేశాయ కలియుగ బ్రహ్మాడ నాయకుడు చతుర్దశ భువనాధీశుడు అయినటు వంటి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాల 5 గంటలకు మిగతా 2లో

సూర్య విలేకరులు కావలెను
సూర్యాపేట జిల్లాలోని కోదాడ నియోజకవర్గంలోని కోదాడ రూరల్, అనంతగిరి, చిలుకూరు విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.
సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

సూర్య



# రక్షాభంధన్ వేడుకలు





చండూర్, మేజర్‌న్యూస్ ః స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రాఖీ ఆకారంలో కూర్చోని రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల బాలికలు బాలురకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ అనుబంధాలను ఆత్మీయతను పంచుకునే పండుగ రక్షాబంధన్ అని తెలిపారు. అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల అన్యోన్యతకు చిహ్నం ఈ పండుగని అన్నారు. రాఖీనాడు సోదరీమణులు తమ సోదరులకు చేతికి రాఖీ కట్టి ఆశీర్వాదం పొందుతారని, తన చెల్లి లేదా అక్కకు సోదరులు కట్నం లేదా మంచి గిఫ్ట్ ఇస్తుంటారన్నారు. రాఖీ పండుగ అంటే అన్నా చెల్లెళ్లకు అక్కా తమ్ముళ్లకు చాలా ఇష్టమైన పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



***చింతపల్లి :*** చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని బైపాస్ రోడ్డులో ఉన్న సెయింట్ మైఖేల్ స్కూల్లో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ కుంభం శేఖర్ గౌడ్, అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

***దీ రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో :***



చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాఖీలు కట్టు కున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమీ ఇంచార్జ్ కాజా నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం, పాఠశాల అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

***నడిగూడేం :*** సోదర భావానికి రాఖీ పౌర్ణమి ప్రతీక అనీ నడిగూడేం సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సులోచన అన్నారు.శనివారం పాఠశాల లో రాఖీ వేడుకలు నిర్వహించి మాట్లాడారు.విద్యార్థులు పండుగల ప్రాధాన్యత ను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటిపేజీ తరువాయి)

తాము రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకులలో రైతులకు ఉన్న రుణాల గురించి తెలుసుకున్నామని, మొత్తం రాష్ట్ర వ్యాపతంగా 32 బ్యాంకులలో 42 లక్షల ఖాతాలు ఉన్నట్లు గుర్తించామని, 31 వేల కోట్లు రూపాయలు రైతుల అప్పులు ఉన్నారని తెలుసుకొని 31వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. ఆగస్టు 15 నాటికి రెండు లక్షల లోపు రుణాలు అందరికి వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని, కొంతమంది రైతులు డాక్యుమెంట్లు సరిగా లేకపోవడం, సాంకేతిక కారణాల కారణంగా రైతు రుణమాఫీ ఆగిపోయిందని, ఇందులకు సంబంధించి ఆయా బ్యాంకులు, వ్యవసాయ శాఖ కార్యాలయాల వద్ద నోడల్ అధికారులను ఏర్పాటు చేసి సాంకేతిక సమస్యలను అధిగమించిన వారికి వెంటనే రైతు రుణమాఫీ వారి ఖాతాలలో వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలో రైతులను మోసం చేయదని ఆయన అన్నారు. రైతు రుణమాఫీలో భాగంగా నల్గొండ జిల్లాకే అత్యధికంగా 1433 కోట్ల రూపాయలను 1,72,785 మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్‌కి కేరాఫ్‌గా ఉండిందని ఇక్కడి ప్రజల బాధలను తొలగించేందుకు ఎస్ఎల్‌బిసిని తీసుకురావడం జరిగిందని, ఎస్‌బిసి పూర్తికి దీర్ఘకాలం పడుతుందని ఊహించి ఏఎంఆర్పిని తీసుకురావడం జరిగిందని మంత్రి తెలిపారు. దీంతో పాటు బ్రాహ్మణవెల్లంల వంటి ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించేందుకు అవకాశం కలిగిందన్నారు. రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్ల కింద వరిని తగ్గించుకోవాలని, వాణిజ్య పంటలను వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా రైతులందరూ ఆయిల్‌ఫామ్ వంటి తోటలను సాగుచేస్తే ఎకరాకు లక్ష నుండి లక్షన్నర వరకు ఆదాయం పొందవచ్చున్నారు. ఇందుకు సంబంధించి తక్షణమే ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. జిల్లాలో బత్తాయి ఎక్కువ సాగవుతున్న దృష్ట్యా ఇతర దేశాలకు బత్తాయిని ఎగుమతి చేసేందుకు హైదరాబాద్‌లోని ఫ్రూట్ మార్కెట్ సమీపంలో ఎక్స్పోర్ట్ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు పురుగుల మందులను తక్కువ వాడాలని యూరియా తగ్గించాలన్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగం కంటే వ్యవసాయ రంగంలో ఎక్కువ ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అలాంటి వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు రైతులకు తెలియజేసేందుకు వ్యవసాయ ప్రదర్శన చేయడం సంతోషమన్నారు. రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాలలో ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గాన్ని పూర్తిచేసి సాగునీరు అందిస్తామన్నారు. మూడు సంవత్సరాలలో ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గాన్ని పూర్తిచేసి సాగునీరు అందిస్తామన్నారు. ఇటీవల బ్రాహ్మణ వెల్లెంల ట్రయల్‌రన్ ప్రారంభించామని, ఏఎంఆర్పీ కాలువల లైనింగ్, ధర్మారెడ్డి పిలాయిపల్లి కాలువలు పూర్తి చేయడం ద్వారా రైతులకు సాగునీరు అందిస్తామని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక పద్దతులు, ఆర్గానిక్ వ్యవసాయం పై అవగాహన కోసం వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇంకా ఇలాంటి కార్యక్రమాలను జిల్లాలో విరివిగా చేపట్టాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులను బట్టి సాంకేతికఋగుణఃగా రైతులు మారాల్సిన అవసరం ఉందన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రోజురోజుకు వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, తక్కువ శ్రమ, పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు వచ్చేలా వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు ప్రతి ఒక్రు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఒకే చోట ప్రద ర్శన రూపంలో ఏర్పాటు చేయడం ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. డిసిసిబి బ్యాంకు ద్వారా 431 కోట్లు రుణాలు మాఫీ అయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రైతులు వ్యవసాయ ఖర్చు తగ్గి దిగుబడి పెంచే విధంగా పూర్తిగా నైపుణ్యం ఉన్న రైతులుగా మార్చేలా అవగాహన కల్పించాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబడి యూట్యూబ్ ఛానల్ అధినేత రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో గోనారెడ్డి, అమిత్ రెడ్డి, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# చేసేదే చెప్తాం-చెప్పిందె చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తప్పు ఉన్న, ఆధార్ కార్డు లో పేరు అలాగే పాస్ బుక్ లో పేర్లు తప్పు ఉంటే వివరాలు సరిగ్గా జతపడలేదని చూపిస్తుందని అలాంటి వారు పేర్లు సరి చేసుకొని వ్యవసాయ అధికారులను కలిస్తే వారి లాగిన్ లో రుణ మాఫి కి అప్లై చేయవచ్చు అని కలెక్టర్ తెలిపారు.రేషన్ కార్డు లేని వారు వ్యవసాయ అధికారులను కలిస్తే వారే మీ ఇంటికి వచ్చి మీ కుటుంబానికి సంబందించిన ఆధార్ కార్డు నెంబర్లు తీసుకొని వారి లాగిన్ ద్వారా వారి లోన్ వివరాలను పరిశీలించి ఒక కుటుంబంగా పరిగణించి కుటుంబానికి 2 లక్షల వరకు రుణ మాఫి చేయటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సాగర్ ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు ఏర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,వ్యవసాయ అధికారులు,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో వసంతోత్సవ సేవలు

(మొదటిపేజీ తరువాయి)

స్వామి వారికి అర్చక స్వాములు సుప్రభాత సేవ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. 5.45కి నిత్యారాధన పురష్కరించుకుని ఆర్చక స్వాములు వేద మంత్రాలతో సువర్ణ బొందె తీర్ధమును బంగారపు బావి నుండి తీసుకు వచ్చారు. ఉదయం 6 గంటలకు మాఢవీదుల ప్రదక్షణతో అర్చకులు మేళతాళమృదంగ మంగళ ధ్వనుల మధ్య స్వామి వారికి పలు రకాల పూలదండలతో "తోమాల "సేవ మేల్ చాట్ వస్త్ర సేవలను నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేయి నామాలను స్తుతిస్తూ సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీ సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. శ్రావణమాసం సందర్బంగా స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్దానంలో ప్రతి రోజు సాయంకాలం శ్రీ పద్మావతి అమ్మవారికి విశేష కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్బంగా స్వర్ణగిరీశుని పలువురు ప్రముకులు సందర్శించుకున్నారు.

# ఎస్‌జిఎఫ్ ద్వారా చింతపల్లి మండల స్థాయి టోర్నమెంట్

## మండల విద్యాధికారి ఈ.గురువారావు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని యుపిఎస్, జెడ్‌పిహెచ్ఎస్, కస్తూర్బా, మోడల్ స్కూల్, ప్రైవేట్ యజమాన్యాలు, ఎస్ జిఎఫ్ చింతపల్లి మండల స్థాయి టోర్నమెంట్ సెలక్షన్స్ 23వ, 24వ తేదీలలో జడ్పీహెచ్ఎస్ కురంపల్లి పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఇందులో అందరూ పాల్గొనాలని చింతపల్లి మండల విద్యాధికారి గురువారావు తెలిపారు అండర్ 14, అండర్ 17 విభాగంలో బాలబాలికలు పాల్గొనేవారు. జడ్పిహెచ్ఎస్ కురుమేడ్ పాఠశాలలో 23వ తేదీ ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని ఆయన సూచించారు. ఎస్‌జిఎఫ్ డివిజన్ సెక్రెటరీ సౌజన్య ఉపాధ్యాయురాలికి వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని మండల విద్యాశాఖ అధికారి అన్నారు.

# దేవాలయాలలో శ్రావణమాస పూజలు

## పోటెత్తిన భక్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శ్రావణమాసం రెండవ శనివారము సందర్భంగా చింతపల్లి మండల వ్యాప్తంగా అన్ని దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల్. వీటి. నగర్ లోని వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కొండపైన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శని త్రయోదశి సందర్భంగా శని దేవునికి ఆలయ ప్రాంగణంలో ఉన్న మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రావణమాసం సందర్భంగా చింతపల్లి సాయి సన్నిధిలో, రాజరాజేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గోలి సంతోషమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన గాదరి కిషోర్

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రానికి చెందిన గోలి సంతోషమ్మ శుక్రవారం మృతి చెందారు. విష యం తెలుసుకున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ శనివారం ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూ తినీ తెలిపారు. అనంతరం అంతి మ శోభ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాల్ల ప్రమోద్ కుమార్, మాలమహానాడు నాయకులు ముచ్చపోతుల నర్సింహ పాల్గొన్నారు.



## ఊకోండి గౌడ సంఘం అధ్యక్షునిగా బోయపల్లి శ్రీకాంత్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఊకోండి గ్రామంలో శనివారం గౌడ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా గ్రామానికి బోయపల్లి శ్రీకాంత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బోయపల్లి యాదయ్య, కార్యదర్శిగా నిమ్మల వెంకన్న, డైరెక్టర్లుగా నకిరేకంటి శ్రీను,కొండా శ్రీశైలం, గురిజా అంజయ్య, సిద్ధగోని వెంకటయ్య బత్తుల నరసింహ, పాలకూరి రామలింగయ్య, పోలగోని కోటయ్యలు ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బోయపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్మీ జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన నల్లగొండ ఎంపీ



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని మదారిగూడెం గ్రామవాసి ఆర్మీ జవాన్ ఈరేటి మహేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను, ఓదార్చి, ప్రగాఢ సానుభూతి, పరామర్శించిన నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, పేరూరు దేవాలయం చైర్మన్ రిక్కల కొండారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజ రమేష్ యాదవ్, కుందూరు రాజేందర్ రెడ్డి, సాగర్ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, తిరుపతి, లింగాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరుడికి బోనాలు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దంతూరు గ్రామంలో శనివారము గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వరుడికి బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు డప్పు వాయిద్యాల మధ్య పోతరాజుల విన్యాసాలతో యువకుల నృత్యాలతో గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి స్వామివారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు సిద్ధ గోని అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, ఉపాధ్యక్షులు ఉడతల బాలరాజు గౌడ్, సభ్యులు ఎర్ర అశోక్ గౌడ్, కొత్త బాలకృష్ణ గౌడ్, ఉడతల మురళి గౌడ్, పందుల సత్తయ్య గౌడ్, మద్దెల కుమార్ గౌడ్, పొట్ట సైదులు గౌడ్, కట్కూరి కిషన్ గౌడ్, లింగ స్వామి గౌడ్, ఎర్ర కొండల్ గౌడ్, పొట్ట రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధం



హాలియా, మేజర్‌న్యూస్ : స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు హాలియా మున్సిపాలిటీ యందు వివిధ షాపులకు, బేకరీ షాపులకు కిరాణ ఇతర షాపుల యజమానులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వారికి ప్లాస్టిక్ స్టాకును స్వాధీన పరుచుకొనబడును కావున హాలియ పట్టణ వ్యాపారస్తులందరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధమునకు సహకరించగలరు. టైం ఇవ్వడం జరిగినది తదనంతరం ప్రతి ఒక్క షాపు ఎంక్వయిరీ చేసి జరిమానా విధించబడును హాలియా మున్సిపాలిటీ కమిషనర్ ఎండి మున్వర్ అలీ తెలియపరిచారు.

## మాదిగ జర్నలిస్టుల ఫోరం కరపత్రం ఆవిష్కరణ



నాగారం, మేజర్‌న్యూస్ ః ఈ నెల 21న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం నాగారం మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకులు దున్నపోతుల లక్ష్మణ్, అందె జానీ ప్రసాద్, మండల నాయకులు దేవరకొండ నవీన్, గుండ్ల తిరుపతి, సుంకరి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సక కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా శ్రీకాంత్ గౌడ్




నాగారం మేజర్ న్యూస్ః బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా సూర్యాపేట జిల్లా నాగారం మండల మాడిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ గౌడ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్‌ని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, బీసీ సంక్షేమ సంఘం శాఖ చైర్మన్ ఐఏఎస్ బుర్ర వెంకటేశంకి కృతజ్ఞతలు తెలిపారు.

## దరఖాస్తుల ఆహ్వానము

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కసుర్భాగాంధీ బాలికా విద్యాలయం నందు ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్ట్‌ను ఒప్పంద పద్ధతిలో సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా భర్తీ చేయనున్నట్లు మండల విద్యాధికారి కె.నర్సింహ్మా శనివారం ఒక ప్రకటనలో తెలిపినారు. ఇట్టి పోస్ట్‌కు 7వ తరగతి ఉత్తీర్ణత, వంట చేయల అనుభవం కలిగిన మునుగోడు మండల కేంద్రానికి చెందిన మంజుల మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 24 తేది లోపు కెజిబివి ప్రత్యేక అధికారిణికి దరఖాస్తు అందజేయగలరు తెలిపారు.ఇంకా ఏవైనా వివరాలకు ఈ కింద తెలిపిన చరావణి నంబర్‌కు 7993354867 సంప్రదించగలరు అని తెలిపారు.

## ఫ్లోరోసిస్ సమస్య శాశ్వత పరిష్కారం శివన్నగూడెం ప్రాజెక్టు ద్వారానే సాధ్యం

### డాక్టర్ రాజారెడ్డి, మాజీ నిమ్స్ డైరెక్టర్





మర్రిగూడం, మేజర్‌న్యూస్ ః ఫ్లోరోసిస్ సమస్య శాశ్వత పరిష్కారం శివన్నగూడెం ప్రాజెక్టు ద్వారానే సాధ్యమవుతుందని నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి అన్నారు. శనివారం ఆయన శివన్నగూడెం ప్రాజెక్టును ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కంచుకట్ల సుభాష్‌తో పాటు సందర్శించి మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య స్థితిగతులను ఫ్లోరోసిస్ సమస్యల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. మండలంలో పలు పాఠశాలలోని విద్యార్థుల దంతాలను పరిశీలించి దంతా ఫ్లోరోసిస్ ఏమైనా వస్తున్నదాని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులను అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలను కలిసి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా మిషన్ భగీరథ ద్వారా కృష్ణ నది జలాలను సేవించిన తర్వాత ఫ్లోరోసిస్ సమస్య త్రాగునీటి ద్వారా తాత్కాలిక ఉపశమనమని శాశ్వత పరిష్కారం సాగునీరు ఇచ్చినట్లయితే ఫ్లోరోసిస్ సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. శివన్నగూడ ప్రాజెక్టు సంబంధించిన పూర్తి వివరాలను కంచుకట్ల సుభాష్‌ని ఆయన అడిగితెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టును పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంత ఫ్లోరోసిస్ సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని ఇట్టి విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని డాక్టర్ కంచుకట్ల సుభాష్ డాక్టర్ రాజారెడ్డిని కోరారు. ఆయన వెంట మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, సత్తిరెడ్డి, గొట్టిముక్కుల ప్రకాష్, ఉపాధ్యాయులు మాస బాలరాజ్, శ్రీనివాస్, కృష్ణమూర్తి ఉన్నారు.

## ఘనంగా బోనాలు



నిడమనూర్, మేజర్‌న్యూస్ ః నిడమనూరు మండల కేంద్రంలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం దొరనపాకతో మొదలైన ఉత్సవం సాయంత్రం గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించడంతో ముగిసింది. కొద్దిరోజులు గ్రామంలో విష జ్వరాలతో ప్రజలు తల్లడిల్లిపోయారు. చీకట్లు అలుముకున్న ఈ సమయంలో గ్రామ పెద్దలు నిర్ణయించిన బోనాలతో గ్రామంలో సందడి మొదలైంది. చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు పట్టినిల్లుకు చేరుకొని ముత్యాలమ్మ తల్లికి బోనాలు అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు పలువురు మహిళలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి వెంకట్ రాహుల్, నల్లబోతు వెంకటేశ్వర్లు, ఉన్నం చిన్న వీరయ్య, మెరుగు మధు, ఉన్నం శ్రీనివాసరావు, కోమటి వెంకన్న, గోగుల వెంకన్న, కావేటి రాము, బొల్లం సైదులు, మన్నెం శంకర్, కుందూరు లక్ష్మారెడ్డి, మంగినపల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

### విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

# డీఎస్పీకి ఘన సన్మానం



కోదాడ, మేజర్‌న్యూస్ : విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించిన ప్రతి ఉద్యోగికి ఎల్లవేళలా గుర్తింపు లభిస్తుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మేడల్ అందుకున్న కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డిని శనివారం సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి భారత ప్రభుత్వం తరపున విదేశాల్లో సైతం పనిచేశారని వారు ఎక్కడ పనిచేసిన విధి నిర్వహణలో అంకిత భావంతో ప్రజలకు సేవలు అందిస్తారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో వారికి మరెన్నో అవార్డులు రావాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణతో పాటు సామాజిక సేవలో సైతం డీఎస్పీ శ్రీధర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, బొల్లు రాంబాబు, గడ్డం నరసయ్య, లక్ష్మీకాంత రెడ్డి, పొట్ట జగన్మోహన్ రావు, పోటు రంగారావు, బిక్షం, జాఫర్, రుక్ముద్దీన్ హరిబాబు, సాంబులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు పై దాడి హేయమైన చర్య

### జగదీశ్ రెడ్డి ఫైర్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : హరీష్ రావు క్యాంపు కార్యాలయంపై దాడి హేయమైన చర్య.. కాంగ్రెస్ గుండాలు చేసిన పనిఇది.. స్వయంగా ప్రభుత్వం కాంగ్రెస్ గుండాలకు దగ్గరుండి దాడి చేయంచింది.. ఇటువంటి చిల్లర వేషాలకు మిము భయపడం...ఎంతో మంది రాక్షసులను తరిమికొట్టినం.. కేసీఆర్ ముందు ఇవి ఏవి నడవవు..కేసీఆర్ శిఖరం లాంటి వారు. రుణమాఫీ విషయంలో అన్నదాతలను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఆ విషయాన్ని పక్కదారి పట్టించేలా ఈ దాడులు మొదలు పెట్టింది. మేము అహింస పద్ధతుల్లో ఉద్యమం నడిపాము... తెలంగాణ ఉద్యమం లో హింస లేపి ఉద్యమాన్ని అణిచివేయలని ఎన్నో కుట్రలు చేశారు అప్పట్లో ...ఇవ్వాళ రుణమాఫీ విషయంలో రైతులను నమ్మించి గొంతు కోశారు కాంగ్రెస్ వాళ్లు.... రాహుల్ గాంధీతో సహా కాంగ్రెస్ పార్టీ అంతా2 లక్షల రుణమాఫీ చేస్తాం అని మాటిచ్చారు..మొదట 49 వెల కోట్లతో చేస్తాం అన్నారు..50 లక్షల మంది రైతులు అన్నారు.. ఆ తర్వాత 31వెల కోట్లు అని క్యాబినెట్ లో చెప్పారు.....ఆతర్వాత 27 వేల కోట్లు అని చెప్పారు...అవి అన్ని మాట తప్పి ఇవ్వాళ 17 వెల కోట్లు ఇచ్చి సగం మంది రైతులను నిలువునా మోసం చేశారు... ఇవ్వాళ రైతులు తిరగబడుతున్నారు కాబట్టి సీఎం రేవంత్ చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు... కావాలని ప్రజలను పక్కదారి పట్టించేలా సీఎం రేవంత్ ప్రయత్నం ఇది అంతా.... రైతులారా ఒక్కసారిఆలోచన చేయండి.. కాంగ్రెస్ మిమ్ములను దాగా చేస్తుంది...మోసం చేసింది. రేవంత్ అనేటోడు బీజేపీ తో దొంగ సంభదాలు పెట్టుకున్నడు... రేవంత్ బీజేపీ తో కుమ్మక్కు అయ్యాడు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు, బడుగుల లింగయ్య యాదవ్, నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి, చీరా పంకజ్ యాదవ్,కటికం సత్తయ్య గౌడ్, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ మాజీ ఎంపీపీ ఎస్.కె.కరీం పాషా, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, మైనం శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ కనగల్, నల్లగొండ, తిప్పర్తి, మండల పార్టీ అధ్యక్షులు ఐతగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, లొడంగి గోవర్ధన్, ఎడవల్లి సింగిల్విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి,కడారి కృష్ణయ్య బడుపుల శంకర్, వనపర్తి నాగేశ్వర రావు, పేర్ల అశోక్,బిపంగి కిరణ్, బొజ్జ సైదులు, కంచర్ల విజయ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి



మోటకొండూరు, మేజర్‌న్యూస్ః మండల పరిదిలోని సికిందర్ నగర్ గ్రామానికి చెందిన నీరు పేద రైతు పసల.జోజప్పకు చెందిన ఎద్దు 16.08.2024 రోజున ఉదయం 11ః30నిమిషాలకు సికిందర్ నగర్ గ్రామ పరిదిలోని గోగి ఆశోక్ ,హరిబాబుకు చెందిన నిర్మాణంలో ఉన్న కోళ్ల ఫామ్ వద్ద ట్రాన్స్‌ఫారం (ఏలాంటి రక్షణ గోడలేనిది)11 కెవి కేబుల్‌కు తగిలి మృతి చెందినది.ఎద్దు విలువ రూ॥70వేలు కలదు.రైతును ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కొరుతున్నారు.

# సీనియర్ ఫోటో జర్నలిస్టుకు రాష్ట్ర స్థాయి అవార్డు




నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో సూర్య దినపత్రిక సీనియర్ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ సిహెచ్ నరేందర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు దక్కించుకున్నారు. ఈ అవార్డును ఈ నెల 19న జరిగే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా హైదరాబాదు లోని గ్రీన్‌పార్కు హోటల్‌లో ఈ అవార్డును రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.

# గిరిజనులు తేజ్ పండుగ నిర్వహించుకోవడం సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంఛార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో



తొలకరి మందు గిరిజనులు తేజ్ పండుగ నిర్వహించుకోవడం సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంఛార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన తేజ్ పండుగకు ఆయన ముఖ్య అతిథిగా హాజర్యారు. తీజ్ పండుగ అంటే రైతులు పండుగని, అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశిస్తూ చేసుకునే పండుగ తేజ్ అని అన్నారు. తేజ్ పండుగ సందర్భంగా ఆయన రైతులకు ప్రత్యేకించి లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రె డ్డి, రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తేజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి కోమటరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పటి నుండి లంబాడ గిరిజనులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అదే తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పార్లమెంట్ సభ్యులు రఘువీర్, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తేజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

### ఆల్ ఇండియా బంజార సేవాసంఘం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

# తీజ్ పండుగ ఉత్సవాలు

నల్గొండ జిల్లా బ్యూరో



క్లాక్ టవర్ సెంటర్ నందు నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ పాల్గొని మాట్లాడుతూ తొమ్మిది రోజులు జరుపుకునే ఈ పండుగ అత్యంత భక్తి శ్రద్దలతో మహిళలు బతుకమ్మ మాదిరిగా ఎంతో సంతోషంగా జరుపుకుంటారన్నారు. అదేవిధంగా నల్గొండ జిల్లాని గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటులో అందరూ భాగస్వాములు కావాలని, పోలీసు కళా బృందం ద్వారా గంజాయి డ్రగ్స్‌పై పాటలు పాడుతూ ప్రకృతితో మమేకమైన గిరిజనులు ఎప్పుడు ఆనందంగా ఉండాలని గంజాయి గుడుంబా మాదక ద్రవ్యాలను తరిమివేయాలని అడిషనల్ ఎస్పీ అన్నారు. రతనాల నా కొడకా రామసక్కని కొడకా అనే పాటపై నృత్య రూపకం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై శంకర్, పోలీసు కళజాత బృందం పాల్గొన్నారు.

### ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పై

# శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో







ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై బిఎల్‌ఓ మొదలుకొని ఏఈఆర్‌ఓల వరకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వారిగా బిఎల్‌వోలు, బిఎల్‌ఓ సూపర్‌వైజర్లను నియమించాలని ఆదేశించారు. శనివారం ఓటరు జాబితా సవరణ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాలో కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. సోమవారం నాటికి అన్ని పోలింగ్ కేంద్రాలకు బిఎల్‌వోలు, బిఎల్‌వో సూపర్‌వైజర్ల నియామకాన్ని పూర్తిచేయాలనిఅనంతరం బిఎల్‌వో మొదలుకొని ఏఈఆర్‌ఓ వరకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాకు సంబంధించిన అన్ని అంశాలను ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండేలా బిఎల్‌ఓ నుండి ఏఈఆర్‌ఓ వరకు ఒక వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు ఏయాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బిఎల్‌వోల ఖాళీలు ఉన్నచోట తక్షణమే నియామం చేపట్టాలని, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రతి బిఎల్‌వోకు ఓటరు జాబితాను అందజేసి ప్రతి గ్రామం వారిగా పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే మ్యాప్‌ను సైతం ఇవ్వాలని, ఇంటి నెంబర్లు, వారి పోలింగ్ కేంద్రం పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు, ఆ పరిధిలో ప్రముఖ ఓటర్లు ఉన్నారనే వివరాలను సైతం బిఎల్‌ఓలు అప్పగించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు రాష్ట్ర స్థాయి నుండి అదనపు సిఈఓ లోకేష్ కుమార్ పాల్గొనగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు టి. పూర్ణచంద్ర, జే. శ్రీనివాస్, నల్గొండ మిర్యాలగూడ, దేవరకొండ, ఆర్డీవోలు రవి, శ్రీనివాసరావు, శ్రీరాములు, ఎలక్షన్ డిటి విజయ్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.


# కోల్‌కత్త జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్య చేసిన

# నిందితులను కఠినంగా శిక్షించాలి




బీబీనగర్,మేజర్,న్యూస్‌: కోల్‌కతా జూనియర్ డాక్టర్‌పై అతి క్రూరంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీబీనగర్ ఎయిమ్స్ వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు.శనివారం కోల్‌కతా సంఘటనను ఖండిస్తూ ఎయిమ్స్ నుండి బీబీనగర్ మండలకేంద్రంలోని పోచంపల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలను కాపాడే వైద్యుల ప్రాణాలకు ర క్షణ లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. కోల్‌కతా ఘటనకు కారకులైన వారందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**భువనగిరి :** ఆర్‌జికర్ మెడికల్ కాలేజ్ కలకత్తాలో మోమిత అనే డాక్టర్‌కి జరిగిన



అన్యాయాన్ని మరే ఎవరికి జరగకుండ దోష్యులను కఠినంగా శిక్షించాలనికోరుతు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భువనగిరి ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలో ని అన్ని ఆసుపత్రి యాజామాన్యాలు ఆసుపత్రులను బంద్ చేసి శనివారం ఉదయం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి భారి ర్యాలీని జగదేవుపూర్ చౌరస్తా,బాబు జగ్జీవన్ రావు చౌరస్తా,బస్టాండ్ మరియు వినాయక చౌరస్తా వరకు ర్యాలీని తీసారు.ఈ సందర్బంగా కలకత్తాలో జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించారు. మానవతా దృక్పథంతో ఈ అనాగరిక చర్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు జరగకుండ అన్ని చర్యలు తీసుకుని, నిందుతులకు కఠిన శిక్షలు విధించాలని కోరారు.ఈ ర్యాలీలో డాక్టర్ విజయ్ బార్గవ్, డా॥అజయ్ కుమార్,డా॥అనిల్ కుమార్,డా॥రాజ్ కుమార్, డా॥సుమంత్, డా॥ప్రసాద్, డా॥ప్రశాంతి,డా॥ఇందిరా ,నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

**నల్గొండ టౌన్ :** కోల్‌కత్తాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టరుపై అత్యాచారం చేయడం, హత్య చేసినందుకు నిరసనగా శనివారం మన రాష్ట్రంతో సహా దేశ వ్యాపితంగా సాగుతున్న డాక్టర్ల సమ్మెకు సిపిఎం మద్దతు ప్రకటిస్తుందని జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మన రాష్ట్రంలో డాక్టర్లకు ప్రత్యేకించి మహిళా డాక్టర్లు, నర్సులు ఇతర మహిళా స్టాఫ్‌కు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి చేశారు. దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేయకపోతే దేశవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని ఆరాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



**చింతపల్లి :** చింతపల్లి మండల కేంద్రంలోని గ్రామ యువకులకు, వివిధ పార్టీల నాయకులకు, విద్యార్థిని, విద్యార్థులకు గ్రామ ప్రజలు కోల్ కత్తా రాష్ట్రంలో ట్రైనీ డాక్టర్ .మౌమిత పై హత్యాచారం చేసి అతి దారుణంగా హత్య చేసిన నిందుతులను బహిరంగంగా ఉరి తీయాలని అలాగే మహిళలకు రక్షణ కల్పించలేని కోల్ కత్తా రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలనిలి డిమాండ్ చేస్తూ ట్రైనీ డాక్టర్ మౌమిత ఆత్మకు శాంతి చేకూరేలా. మండల కేంద్రంలో కొవ్వొత్తుల ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు.



**కోదాడ :** దాడుల నుండి డాక్టర్లకు పాలకవర్గాలు రక్షణ కల్పించాలని కోదాడ




ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు వైద్యులు డిమాండ్ చేశారు. శనివారం కోదాడ పట్టణంలో కలకత్తాలో మహిళా డాక్టర్ పై జరిగిన దారుణ సంఘటనకు నిరసనగా కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ బాధ్యులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు శనివారం ఉదయం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు వైద్యశాలలను బంద్ చేసి వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మహిళా డాక్టర్ పై జరిగిన దారుణ సంఘటనకు బాధ్యులైన దుండగులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సదస్సు హాజరైన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు మద్దినేని లక్ష్మి ప్రసాద్, డాక్టర్ అశోక్ కుమార్, జాస్తి సుబ్బారావు, బివీఎస్ ప్రసాద్, కొత్త మాస్ జనార్ధన్, దశరథ నాయక్, శ్రీనివాస్ రెడ్డి ,ఎల్ భాస్కరరావు, చంద్రమోహన్, ప్రమీల సిద్ధార్థ రోహిత్, రాజేష్ రెడ్డి, అభిరామ్, లక్ష్మణ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట :** బెంగాల్‌లోని జూనియర్ డాక్టర్ హత్య,అత్యాచారంనకు నిరసనగా



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం డా॥భరత్ కుమార్ ఆద్వర్యంలో సిబ్బంది విధులను బహిష్కరించారు.ఓపి సేవలను నిలిపి వేసారు. ఈ కార్యక్షకమములో ఆసుపత్రి సిబ్బంది,ఉద్యోగులు పాల్గోన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారం కోల్



కతాలో మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి అనంతరం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని నిరసిస్తూ మండల ఫస్ట్ ఎయిడ్, మెడికల్ హెల్త్ అసోసియేషన్, మండల కెమిస్ట్రీ, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఫస్ట్ ఎయిడ్, మెడికల్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ప్రమోద్, మండల కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు అమృతం అశోక్ మాట్లాడుతూ దోషులను కఠినంగా శిక్షించి మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుండు అశోక్, కోశాధికారి సీత భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సురపల్లి బాలరాజు, మండల సభ్యులు ఏ.ఎస్ నాయుడు, నరేష్ కుమార్, మహేష్ కుమార్, జి.ఋషి, గుండు నవీన్, కెమిస్ట్రీ, డ్రగెస్ట్ సభ్యులు గౌరవ సలహాదారుడు సోమవరపు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సభ్యులు శంకర్ బండి రవి ఆర్ ప్రభాకర్, మహేశ్వరి, సామ్రాట్, వనం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధ్యాపకుడు జాని పాషాకు ఓయు డాక్టరేట్

నడిగూడేం,మేజర్‌న్యూస్:ప్రభుత్వ అధ్యాపకుడు జాని పాషా కు ఓయు డాక్టరేట్ అవార్డు ప్రకటించింది.ఆయన అర్ధశాస్త్రం లో బి సుధాకర్ రెడ్డి పర్య వేక్షణ లో ఎడ్యుకేషనల్ డెవలప్ మెంట్ ఆఫ్ ముస్లిం మైనారిటీ-ఎ స్టడీ ఇన్‌ద సెలెక్టడ్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశం పై పశ్రోధన చేసారు.ఈ సంధర్బంగా తోటి అధ్యాపకులు బంధువులు అభినందించారు.

# పాడి పశువుల పెంపకం పై లబ్ధిదారులకు శిక్షణ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలం చిమిర్యాల గ్రామములో రైతు వేదిక నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, కోదాడ, అనంతగిరి మండలాల సంఘ బందాల నుండి మహిళా శక్తి పథకంలో పాడిపశువుల పెంపకానికి ఎంపిక చేయబడిన 105 మంది లబ్ధిదారులకు శనివారం శిక్షణ ఇచ్చారు. ముఖ్య శిక్షకులుగా హాజరైన కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి.పెంటయ్య మాట్లాడుతూ మహిళా శక్తి పథకంలో స్త్రీ నిధి మరియు బ్యాంక్ లింకేజీ ద్వారా 1,86,000 లతో రెండు గేదెలు అందిస్తున్న నేపథ్యంలో 105 మంది లబ్ధిదారులకు ఇతర రాష్ట్రాల్లో కొనాల్సి ఉన్నందున గేదెల ఎంపికలో మెళకువలు, మేలు జాతి పాల దిగుబడి, రేటు మరియు కొనుగోలు చేసిన వెంటనే భీమా కై చెవిపోగులు, పశువులఫోటోలు అంతర్జాలంలో నిర్దేశించిన అప్‌లో నమోదు చేయడం ఇంటికి రవాణాలో రాత్రివేళల్లోనే పశువులను లారీల్లో ఒక్కో పశువుకి కావలసిన స్థలాన్ని బారికేడ్లతో విభజించి రవాణా చేయాలని, ఉదయం గేదెలను లారీ దింపించి నీరు మేత అందించి తిరిగి సాయంత్రం లారీలు ఎక్కించి రవాణా చేయించాలని సూచించారు. 10 లీటర్లు పాలు ఇచ్చే ఒక గేదెకి రోజుకి 400 రూయాయలు మేత దాణాకే ఖర్చు అవుతుంది అని, అలా కాకుండా దానా ఖర్చు తగ్గించుకుంటే లబ్ధిదారునికి లాభసాటిగా ఉంటుందని, దాని కోసం ఉపాదిహామీ అనుసంధానంతో ప్రతి లబ్ధిదారునికి పశువుల కొట్టం,అజోల్లా యూనిట్, మాగుడు గడ్డి యూనిట్, పశుగ్రాసాల సాగు ఖచ్చితంగా ఇవ్వాలని తద్వారా గేదెలకు పెట్టుబడి ఖర్చు తగ్గి ఒక్కగేదెకి ఖర్చులు పోను నెలకి 17,000/-లు ఆదాయం వస్తుంది అని తెలిపారు. పాడి పశువుల పోషణ పై సంపూర్ణ అవగాహన కల్పించారు. తదుపరి దొడ్డిలో పుట్టిన ఆడ దూడలను జాగ్రత్తగా సాకి భవిష్యత్ పాడిపశువులుగా పెంచుకొని మందను అభివృద్ధి చేసి నిరంతర ఆదాయంతో మహిళలు ఆర్ధిక స్వయంసమృద్ధితో మహిళా శక్తిని సమాజానికి చాటి చెప్పాలని సూచించారు. డా మధు దూడలపోషణ యాజమాన్యం పై వివరించగా, డీపీఎం గోవింద్ మహిళా పథకం ఉద్దేశం పథక విధానం వివరిస్తూ రెండు మండలాల్లో ఎంపిక చేయబడిన లబ్ధిదారులు పశు పోషణపై సమగ్ర అవగాహన పొంది భవిష్యత్లో ఆర్థికంగా లబ్ది పొందాలని, తీసుకున్నా రుణాలను 48 నెలల్లోతిరిగి చెల్లించాలని సూచించారు. కార్యక్రమములో డీపీఎం గోవింద్ ఏపీఎంలు వీరబాబు, పబ్బతి లక్షి, స్త్రీనిధి మేనేజర్ నాగమణి సీసీలు, ఏపీఎంలు వీరబాబు, పబ్బతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్లపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలి.

# ఏలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలి

## పిల్లి రామరాజు యాదవ్




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత అసెంబ్లీ ఎన్నికల్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ఆశ చూపించి దాన్ని విస్మరించిందని మండిపడ్డారు బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్. ఈరోజు నల్లగొండ పట్టణం ప్రకాశం బజార్ ఇండియన్ బ్యాంక్ మందు కొత్తపల్లి, అనంతరం, మైళ్ల దుప్పలపల్లి గ్రామస్తుల రైతులు చేపట్టిన ధర్నా కార్యక్రమాలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్. ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల వాగ్దానంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నేతలు మాట మార్చారు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలల్లో మళ్లీ గెలువడం కోసం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ప్రమాణం చేసి ఆగస్ట్ 17 వరకు ఏకకాలంలో ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేస్తానన్నారని.ప్రస్తుతం కేవలం 40% మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. రుణమాఫీ కానీ రైతుల లిస్ట్ ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. మళ్లీ రుణమాఫీ కానీ ఎడల ప్రతి గ్రామాలలో భారతీయ జనతా పార్టీ తరుపున రచ్చ బండ పెట్టి రైతులందరితో ఆందోళన చేపడుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోటేపాక సాంబయ్య,నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు బోగారి అనిల్, మండల ఉపాధ్యక్షుడు బుచ్చాల నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి వివాదంలో ప్రాణహాని ఉంది

## రక్షణ కల్పించండి

## రైతు ఆవేదన






నేరేడుచర్ల మేజర్ న్యూస్: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ఇంజంవారి గూడెం గ్రామానికి చెందిన తమ తల్లిదండ్రులైన ఇంజం రమణారెడ్డి, చంద్రకళల చిన్న కుమారుడైన దయాకర్ రెడ్డి అనే తనకు ఆస్తిలో వాటా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని దయాకర్ రెడ్డి, ఆయన భార్య స్వప్న శనివారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయంలో న్యాయం చేయాలని డిప్యూటి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తన తాత అయిన ఇంజం సంటిరెడ్డి బాగోగులను తానే చూసానని, మా తాతగారు వీలునామాగా తనకు పొలం రాసిచ్చారని దయాకర్ రెడ్డి చెప్పారు. తనను పొలం మీదికి రాకుండా ఎస్సీ, ఎస్టీ వాళ్లని పెట్టి కొట్టించే ప్రయత్నం చేస్తున్నారని, తనకు ప్రాణ హానీ ఉందని రక్షణ కల్పించాలని కోదాడ డిఎస్పీకి ఫిర్యాదు చేయగా ఆయన న్యాయం చేస్తానని హామి ఇచ్చారని తెలిపారు. గతంలో తనకు ప్రాణహాని ఉందని నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై రాజశేఖర్ రెడ్డి, మా తల్లిదండ్రులను పిలిపించి మందలించి పంపిచారని చెప్పారు. మా తాత రాసి ఇచ్చిన వీలునామాను పరిగణలోకి తీసుకోకుండా అప్పటి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అండదండలతో ఆయన అనుచరులు బెదిరింపులకు గురిచేస్తూ ఇబ్బంది పెడుతున్నారని విలేకరులకు చెప్పారు. కోర్టు ఉత్తర్వులు తమకు అనుకూలంగా ఉన్నప్పటికి, అప్పటి ఎస్సై నవీన్ కుమార్ కోర్టు ఉత్తర్వులు ధిక్కరించి తనపై హత్యాయత్నం, దొంగతనం కేసులను అక్రమంగా బలాయించారని, ఈ విషయాన్ని ప్రశ్నించినందుకు తనపై దౌర్జన్యానికి దిగారని అన్నారు. న్యాయబద్ధంగా తన తండ్రి నుండి రావాల్సిన భూమి వాటాను ఇవ్వకుండా తమ బంధువులైన తుమ్మలూరు వెంకట్‌రెడ్డి, బైరెడ్డి శ్రీధర్ రెడ్డి, అనిత తమను చంపుతామని బెదిరిస్తున్నారని అన్నారు. పెద్ద కుమారుడు సుదర్శన్ రెడ్డి, అతని మామ తుమ్ములూరు వెంకట్ రెడ్డి, అతని అల్లుడు బైరెడ్డి శ్రీధర్ రెడ్డి, అనితలు ఆస్తి మొత్తాన్ని చేజిక్కించుకోవాలని దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కొంతమంది రాజకీయ నాయకులు, అధికారులు కుమ్మక్కై ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమకు న్యాయం చేయాలని విలేకరుల సమావేశంలో తెలిపారు.

# బీసీ సేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా చెవిరాల సీతారామయ్య

మునగాల,మేజర్‌న్యూస్:మండలం లోని గణపవరం కు చెందిన చెవిరాల సీత రామయ్య ను బీసీ సేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియామకం చేస్తూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యా సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ లోని బీసీ భవన్ లో నియామకం పత్రం అందజేసారు. ఈ సంధర్భంగా సీతారామయ్య మాట్లాడుతు తనకుఈ పదవి అప్పగించిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యా సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం లో గ్రామ,గ్రామాన కమిటీ లు వేసి బీసీ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామ కృష్ణ యాదవ్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజి,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు పగిళ్ళ సతీష్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ లకు కృతజ తలు తెలిపారు.

# సిపిఎం నాయకులు మానుకొండ కృష్ణయ్య ఆశయాలను సాధించాలి




నడిగుడేం,మేజర్‌న్యూస్:సిపిఎం నాయకులు మానుకొండ కృష్ణయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం రామాపురం లో కృష్ణయ్య ప్రథమ వర్ధంతి లో పాల్గొని మాట్లాడారు. కృష్ణయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు ఆకుల రాము,ఆకుల వెంకయ్య,మానికొండ సందీప్, సంధ్య, గౌతమి, తుమ్మల శ్రీను,మానుకొండ దుర్గారావు,బూసరాజు మధు, శ్రీను, కృష్ణయ్య,సైదయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్.ఇవింగ్స్టన్ దంపతులను సన్మానించిన కాపరులు



భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్:“బేతేస్థ రిట్రీట్ సెంటర్ ”ఫౌండర్ పాస్టర్.ఇవింగ్స్టన్ దంపతులు ఆమెరికా విదేశి యానం చేసి తిరిగి ఇండియాకు విచ్చేన సందర్బంగా ఆలేరు దైవ జనుల మండల కమీటి కోశాధికారి బ్రదర్.జాన్ సుధాకర్‌తో పాటు పలువురు కాపరులు వారిని పూలమాలలతో,శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మతిస్థిమితం కోల్పోయి మాటలాడుతు మాజీ మంత్రి కేటీఆర్



భ ు వ న గ ి ర ి మేజర్‌న్యూస్:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫి చేస్తే అది చూసి మతిస్థిమితం కోల్పోయి కేటీఆర్ పిచ్చిపిచ్చి మాటలాడుతున్నారని ,అతనిని ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేర్పించాలని భువనగిరి జిల్లా కాంగ్రేస్ నాయకులు అతహర్ అన్నారు. ఈ సందర్బంగా అతహర్ జర్నలిస్టులతో మాటలాడుతు గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఎఉండి రైతులకు రుణమాఫి చేస్తానని చెప్పి 10 సంవత్సరాలు అదికారంలో ఉన్న ఏ ఒక్క రైతుకు రుణమాఫీ కాలేదని ,రైతులను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకులు రైతులను గురించి మాటలాడే నైతిక హక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. రుణమాఫీ కాని రైతులు అధైర్య పడవద్దు అని వారిని కూడ ఆదుకుంటామని ,రానివి వారు తమ తమ వ్యవసాయ అధికారుల వద్దకు పోయి ఫీర్యాదు చేస్తే ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెల్పారు. కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన ప్రతి హమీని ఒక్కోక్కటిగా అమలు చేస్తుంటే భరించలేని బీఆర్ఎస్ నాయకులకు నిద్రపట్టడడంలేదని అన్నారు. పిచ్చిపిచ్చి మాటలను ఆపి చిన్న చిన్న టెక్నికల్ లోపలను సరిదిద్ది రైతులకు రుణమాఫీ జరిగేల చూడాలని అన్నారు.

# “గృహజ్యోతి పథకం”నకు మరోక సారి ధరఖాస్తుల స్వీకరణ

## – చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి మేజర్‌న్యూస్:తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ “ఆరు గ్యారంటి॥పథకాలలో భాగంగా మరోక సారి గృహజ్యోతి పథకంనకు ధరఖాస్తు చేసుకోని లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వ అవకాశం కల్పించినదని భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెల్పారు. కార్యలయ పని దినాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ధరకాస్తు చేసుకోవచ్చునని తెల్పారు. ఈ అవకాశంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెల్పారు.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనవుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది- అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి-కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి - కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృత ఎతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృౄఎద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృౄహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హౌం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీపుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలుపులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది? మాటలకు (చర్చలకు) మార్గం మూసేసిన తరువాత ఏమి జరుగుతుంది? మరింతగా నిర్బంధం పెరుగుతుంది. మరిన్ని వేలమందిని జైళ్ళల్లో కుక్కేస్తారు. కాశ్మీర్‌లో జైళ్ళు చాలకపోతే దేశంలోని జైళ్ళన్నిటికీ కాశ్మీరీయులను తరలిస్తారు. నిజానికి ఇప్పటికే ఆ తరలింపు మొదలయ్యింది. ఇంటికొక్కరు, ఆ ఇంటిని పోషించాల్సిన అవసరం, శక్తి ఉన్నవాళ్ళు ఇంటికి దూరమైన తరువాత ఆ కుటుంబం, కుటుంబానికి దూరమై జైలులో ఉన్న వ్యక్తి డీలా పడిపోతాడనీ, తీవ్ర నిరాశలో, నైరాశ్యంలో కూరుకు పోతారనీ, ఎంత ప్రతిఘటించినా వ్యర్థం, అత్యంత బలమైన రాజ్యంతో ఢకోని తాము అనుకున్నది సాధించడం అసాధ్యమన్న నిర్ణయానికి వచ్చి సర్కారుతో రాజీ పడతారనీ, ఉన్న దాంతో సర్దుకుపోవడం అలవర్చుకుని అణగిమణగి పడిఉంటారనీ.. కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాశ్మీర్ ప్రజలపై మానసిక యుద్ధం చేస్తున్నదిప్పుడు. చుట్టూ నిశ్శబ్దాన్ని నింపి, నిశ్శబ్దంలో జనాన్ని నింపి, ఆ మాటలు లేని మౌన జీవితంతో జనం విసిగివేసారిపోయేలా చేసి లొంగదీసుకోవాలని చూస్తోంది.

కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిగా సమర్థనీయమని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రకటించిన తరువాత ఇక ప్రజలకు ప్రత్యామ్నాయం ఎక్కడిది? తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని జనం ఎక్కడికెళ్లి విన్నవించుకోవాలి? తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎవరిని వేడుకోవాలి? అలా విన్నవించుకునే, వేడుకునే అవకాశం లేకుండా చేయడమే నరేంద్ర మోడీ సర్కారు ఎత్తుగడ. ప్రత్యామ్నాయం కోల్పోయిన జనం అనివార్యంగా తాము చెప్పినట్టు వింటారని, తమ కాళ్ల చెంత పడి ఉంటారనీ కమలనాథుల నమ్మకం. నిజమే! లోపల రగులుతున్న అగ్నిపర్వతం కూడా బద్ధలయ్యే వరకూ పైకి ప్రశాంతంగానే కనిపిస్తుంది. అంతమాత్రాన అది బద్దలయ్యేవరకు తనలోపల ఉన్న గుణాన్ని కోల్పోయినట్టు కాదు. ప్రజలూ అంతే.

# మందకృష్ణ మాదిగను సన్మానించిన పలువురు నాయకులు



రాజపేట, మేజర్‌న్యూస్ : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను అయన స్వగృహం హైద్రాబాద్‌లో ఎం.ఈ.ఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో,బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఇంజ మహేష్ మాదిగ మాటలాడుతు గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి,మాదిగ ఉప కులాల హక్కుల సాధన కోసం, దండోరా ఉద్యమాన్ని స్దాపించి ,అనేక కుల సంఘాలకు దిక్చూచిగా నిలచి,ఆత్మగౌరవ ఉద్యమాలను నిర్మించి,గుండె జబ్బుల ,వికలాంగుల ,వృద్దుల ,వితంతుల,అనాధల కోసం అనేక మహనీయ పోరాటలు చేసిన గొప్ప మానవాత వాధి అని కొనియాడినారు. తన చిరకాల స్వాప్నం అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గికరణ సుప్రీం కోర్టు ద్వార సాధించిన మాధిగల మహత్ముడు మంద కృష్ణ మాదిగ అని అన్నారు.

***శాలిగౌరారం :*** ఎస్సీ వర్గీకరణ అమలుకు సుప్రీంకోర్టు ఆమోద ముద్ర వేసిన



అనంతరం హైదరాబాదుకు చేరుకున్న ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగను శనివారం పవన్‌సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో గుండె జబ్జుల పిల్లల కోసం పోరాడి ఆరోగ్య శ్రీ కార్డు తెచ్చింది, వికలాంగులకు ఫించన్లు సాధించి పెట్టింది ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కళా మండల రాష్ట్ర అధ్యక్షులు మల్లెపాక అనిల్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ మామిడికాయల పరశురాం, పిడిఎస్‌యు జాతీయ నాయకులు నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాకీ వెంకటయ్య వంటెపాక రఘు, మల్లెపాక కిషోర్ బోడ అరుణ్, కారుపాటి అంబేద్కర్, కందుకూరి బాబు, బాకీ స్టాలిన్, తదితరులు

# "ఇన్నర్ వీల్ క్లబ్ "ఆద్వర్యంలో కుట్ట మిషన్ల పంపిణీ




భువనగిరి మేజర్‌న్యూస్ఃఆన్నర్ వీల్ క్లబ్ భువనగిరి ఆద్వర్యంలో భువనగిరి మరియు పరిసర ప్రాంతాల నీరు పేద మహిళలకు ఉచితంగా కుట్టు మఅషన్లను పంపణీ చేసారు.ఈ కార్యక్రమములో క్లబ్ అధ్యక్షురాలు కె.అరుణ,కార్యదర్శి డా॥చావా ఆశ్లేష,సిహెచ్ వెంకటమ్మ,సి.డబ్ల్యూసీ చైర్మన్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిబెంట్ జయశ్రీ అదేవిదంగా క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ లావణ్య,సునీత,భాగలక్ష్మీ పాల్గోన్నారు.

## మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆద్వర్యంలో

# కాట్రగడ్డ శ్రీనివాస్‌కు సన్మానం

భువనగిరి మేజర్‌న్యూస్ఃపోలీస్ మెడల్‌ను సాధించిన కాట్రగడ్డ శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించిన మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను.చౌటుప్పల్ ట్రాఫిక్



పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై కాట్రగడ్డ శ్రీనివాస్ ఇండియన్ పోలీస్ మెడల్‌ను గోల్కొండ కోటలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్స వేడుకల సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా స్వీకరించారు.ఈ సందర్బంగా మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆద్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను మాటలాడుతు వృత్తినే దైవంగా భావించి వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడం ద్వార ఈ గుర్తింపు వచ్చినదని, భవిష్యత్‌లో మరేన్నో గుర్తింపులు రావాలని కాంక్షించారు.ఈ కార్యక్రమములో సభ్యులు నందు,నవీన్,ముషీర్,సిద్దు,భరత్,స్వామి పాల్గోన్నారు.

# మృతిని కుటుంబానికి ఆర్దిక సహయం

## పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని 15వ వార్డుకు చెందిన నీరు పెద కుటుంబానికి చెందిన నిల్లపెల్లి మహకాలమ్మ పార్దివ దేహనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించినారు మాజీ మున్సిపాల్ కౌన్సిలర్ మరియు జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్.అనంతరం తన ఫౌండేషన్ ద్వార అట్టి కుటుంబ సభ్యులకు రూ॥10వేల ను అందించారు.భవిష్యత్‌లో వారి కుటుంబంనకు తాను అండగా ఉంటానని హమీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో ఫౌండేషన్ సభ్యులు పత్తి రమేష్,పోలిశెట్టి సతీష్,దండు సురేష్,వస్తువుల అభినేయ,మామిడ్ల పద్మరావు,నర్సమ్మ తదితరులు పాల్గోన్నారు.

## దామరచర్ల గిరిజన బాలుర గురుకుల పాఠశాల

# సొంత భవనం తక్షణమే పూర్తి చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్




దామరచర్ల, మేజర్‌న్యూస్ : ఎస్ఎఫ్ఐ దామరచర్ల కమిటీ ఆధ్వర్యంలో దామరచర్ల గిరిజన బాలుర గురుకుల పాఠశాల సొంత భవనం తక్షణమే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో సుమారు 523 మంది విద్యార్థులు ఉంటున్నారని, ప్రస్తుతం అద్దె భవనంలో ఉండడంతో విద్యార్థులు అరకొరవసతుల నడుమ విద్యను కొనసాగిస్తున్నారన్నారు. విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో త్రాగునీరు, మరుగుదొడ్లు లేక చదువుపు మధ్యలో ఆపేసే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో నిర్మాణం పిల్లర్ల వరకే పరిమితం కావడం జరిగిందని, 4.20 లక్షల రూపాయలతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, తక్షణమే స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి నూతన భవనం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్రా సైదా నాయక్, దామరచర్ల మండల కార్యద ర్శి ధీరావత్ వీరన్న, కళ్యాణ్, గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాం ఎమ్మెల్సీ కావడం పట్ల బీసీ సంఘం ఆధ్వర్యంలో

# స్వీట్ల పంపిణీ



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః తెలంగాణ ఉద్యమ నేత, జేఏసీ చైర్మన్, ప్రొఫేసర్ కోదండరాం శాసనమండలి సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల తెలంగాణ జన సమితి పార్టీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వర్ యాదవ్, జిల్లా కార్యదర్శి లావూరి క్రాంతి కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక అమరవీరుల స్థూపం వద్ద దగ్గర స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఉద్యమంలో ప్రజల వద్దకు తీసుకెల్లి తెలంగాణలోని ప్రజలందరూ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యేలా పాటుపడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను నెరవేర్చారు. శాంతియుత మార్గంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన కోదండరాంకి ఎమ్మెల్సీ పదవి రావడం ఉద్యమకారులను గుర్తించడం వంటిదేనని గుర్తు చేశారు. కోదండరాంకు విద్యాశాఖ మీద పట్టున్న సందర్భంగా ఆయనకు భవిష్యత్తులో మంత్రిగా అవకాశం ఇస్తే మెరుగైన సంస్కరణలు తీసుకొచ్చి నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందిస్తారు, ఉద్యోగుల సమస్యల మీద ఉద్యమాకారుల సమస్యల మీద ప్రజల అన్ని రకాల సమస్యల మీద ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సేవ చేస్తారని కొనియాడారు. ఈ సందర్భంగా కోదండరాంకి ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు సైదా నాయక్, ప్రకాష్ నాయుడు, యాదవ సంఘం మిర్యాలగూడ డివిజన్ నాయకులు చేగొండి మురళీ యాదవ్, కెపి రాజు, బీసీ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, మంగు నాయక్ పాల్గొన్నారు.

# "గృహజ్యోతి పధకం"నకు మరోక సారి ధరఖాస్తుల స్వీకరణ

భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హమీ "ఆరు గ్యారంటి॥పధకాలలో భాగంగా మరోక సారి గృహజ్యోతి పధకంనకు ధరఖాస్తు చేసుకోని లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వ అవకాశం కల్పించినదని భువనగిరి మున్సిపాల్ కమీషనర్ తెల్పారు.కార్యలయ పని దినాలలో ఉదయం 10ః30 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ధరకాస్తు చేసుకోవచ్చునని తెల్పారు.

# స్మశాన వాటికకు విద్యుత్ స్తంబాలు ఏర్పాటు

ఆత్మకూర్(ఎం) మేజర్‌న్యూస్ఃమండల కేంద్రంలోని స్మశాన వాటికకు విద్యుత్ సరఫరా లేక పోవడంతో ప్రజలు తీ।వ ఇబ్బందులు పడడంను యూసిన మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ,విద్యుత్ అధికారులతో మాటలాడి తక్షణమే అవసరమైన 6 విద్యుత్ స్తంబాలను నాటి వాటికి కరెంట్ తీగలను కూడ బిగించడం జరిగినది.మొదటి వార్డులో విద్యుత్ లో ఓల్టేజ్‌తో ఉండడంతో అక్కడ కూడ వెంటనే నూతన ఫీడర్‌ను ఏఆర్పటు చేసి విద్యుత్ సమస్యలను తీర్చారు.ఈ సందర్బంగా వార్డు ప్రజలు డిఈ దంజూరి మల్లిఖార్జున్ మరియు మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్‌కు కృతజ్ఞతులు తెల్పారు.ఈ కార్యక్రమములో మాజీ వార్డు సభ్యులు కోరే మల్లేష్,నంగ సత్యనారాయణ,సూరారం రాము,రంగ పరుశురాములు,ఇంజమూరి కిష్టయ్య,నరేష్ తదితరులు పాల్గోన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



బీబీనగర్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ యాప్‌లో అప్లోడ్ రికార్డు వివరాలు సరిగా లేకపోవడం,రాపిడ్ కిట్లు స్టాక్ రికార్డు సక్రమంగా లేకపోవడంపై అడిషనల్ కలెక్టర్ సీరియస్ అయ్యారు. అదేవిధంగా ల్యాబ్ రికార్డులను, మెడికల్ ఫార్మసిని పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా వైద్యులు సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా గర్భిణీలకు నార్మల్ డెలివరీలు అయ్యేవిధంగా ప్రోత్సహించాలని తెలిపారు.ప్రతి రికార్డును కూడా రాష్ట్ర స్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి నివేధిక అందజేస్తామని అన్నారు.వైద్య సిబ్బంది ఎల్లవేళ్లలా ప్రజలకు అందుబాటులో ఉండాలని, డాక్టర్లు,సిబ్బంది సక్రమంగా పనిచేయకపోయిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సీజనల్ వ్యాదులపట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : సీజనల్ వ్యాదులపట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే వైద్యులకు సూచించారు. శనివారం ఆయన మండలకేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులు తిరిగి పేషెంట్లతో ఏ సమస్యలపై ఆసుపత్రి కి వచ్చురని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందుబాటులో అన్ని రకాల మందులను, రాపిడ్ కిట్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులకు తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో పారిశుద్యపనులు పక్కగా నిర్వహించాలని, దోమల వ్యాప్తి నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ స్వామి, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి ఎపిఓ కేదారీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీవన్నీ డొల్లా మాటలే

## కన్నెబోయిన బలరామ్ యాదవ్

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రుణమా ఫీపై కాంగ్రెస్ పార్టీవన్నీ డొల్లా మాటలేనని నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కన్నెబోయిన బలరామ్ యాదవ్ అన్నారు. రుణమాఫీపై కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీని ఆయన ఖండించారు. అబద్ధాలు, మాయ మాటలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బం గడుపుతున్నారని, రైతులపట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే వందశాతం రుణమాఫీ చెయ్యాలని, కన్నెబోయిన బలరాం డిమాండ్ చేశారు.

## తిప్పర్తి మండల చౌరస్తాను

# ఆర్అండ్‌బి నిధుల ద్వారా అభివృద్ధి చేస్తా

## 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో







తిప్పర్తి మండల చౌరస్తాను ఆర్అండ్‌బి నిధుల ద్వారా అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తిప్పర్తి మండల కేంద్రంలోని చౌరస్తాను 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తిప్పర్తి మండల కేంద్రంలోని చౌరస్తా అభివృద్ధిలో భాగంగా మంచి వాతావరణం కల్పించడంతో పాటు అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఫౌంటెన్‌తో పాటు చౌరస్తా చుట్టు ఇప్పటివరకు చిరువ్యాపారులు నిర్వహించుకునే వారికి శిల్పకళా వేదికలో మాదిరిగా షాపులు నిర్మించి ఇస్తామని తెలిపారు. నాగార్జున ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ కాలువలకు నీటి విడుదలపై మంత్రి మాట్లాడుతూ డి -37తో పాటు 39,40,41 డిస్ట్రిబ్యూటరీల ద్వారా ఆదివారం నుండి అన్ని చెరువులు నింపే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రఘువీర్, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్, నల్గొండ ఆర్డీవో రవి, ఆర్అండ్‌బి ఎస్ఈ, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ డాక్టర్‌గా విద్యాసాగర్

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం ప్రభుత్వ వైద్యశాల సూపరిన్‌డె ంట్ డాక్టర్ విద్యాసాగర్‌స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ డాక్టర్ గా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాల సూపరిన్‌డెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను ప్రభుత్వం గుర్తించి అవార్డును అందజేసిందన్నారు.ఈ సంధర్భంగా వైద్య సిబ్బంది అవార్డు గ్రహితను అభినందించారు.

# ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలి

## నాగం వర్షిత్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మండలంలోని మేళ దుప్పలపల్లి, అనంతారం, కొత్తపల్లి గ్రామాలకు చెందిన రైతులు మీము రుణమాఫీకి అర్హులైనప్పటికి మా రుణాలను మాఫీ చేయడం లో ఇండియన్ బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల మాకు రుణమాఫీ కాలేదని శనివారం నల్లగొండలోని ఇండియన్ బ్యాంకు వద్ద ధర్నాకు దిగారు. ఈ ధర్నాకు మద్దతుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, పోతేపాక సాంబయ్య, బిజెపి నల్లగొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకులకు సీలింగ్ పెట్టడం వల్లనే బ్యాంకు అధికారులు రైతుల వివరాలను సకాలంలో పంపలేదని దీనికి ప్రభుత్వంమే బాధ్యత వహించాలని ఇండియన్ బ్యాంకు వారు 1200 మంది రైతులకు గాను 400మంది రైతుల వివరాలను ప్రభుత్వం కు పంపడం అంటే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని...రుణమాఫీ అమలు అయ్యే వరకు రైతులకు అండగా బీజేపీ ఉంటుంది అని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు ముత్యాల శంకర్ రెడ్డి, మేకల వెంకటేశం, నల్ల నర్సింహా, బుచ్చాల నాగరాజు గౌడ్, బొమ్మిడి శ్రీకాంత్, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నల్లబోతు వెంకన్న, కొడదల వెంకన్న, సుధాకర్ రెడ్డి, వెంకన్న, మనిమద్దె నగేష్, కనుకుల రాజేందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, బోగరి ప్రకాష్, నడ్డి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన పాఠశాల అధ్యాపకులు

## జిల్లా అధికారులతో ప్రశంసా పత్రం అందుకున్న జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేయాలని దృఢ సంకల్పంతో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల స్థాయి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడానికి పాటలు, ఉపన్యాస, మరియు వ్యాసరచన పోటీలను పాఠశాల, మండల, జిల్లాస్థాయిలో నిర్వహించారు. ఇట్టి పోటీలలో జెడ్.పి.హెచ్. ఎస్.వెంకటేశ్వరనగర్ తెలుగు ఉపాధ్యాయుడు నల్ల నరసింహ (తెలుగు) ఆధ్వర్యంలో పవన్ కిషోర్ ఏడవ తరగతి అనే విద్యార్థి మండల స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకొని, జిల్లా స్థాయిలో జరిగిన పాటల పోటీలలో ద్వితీయ బహుమతిని పొంది జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకొన్నారు. శ్రీకృతి అనే విద్యార్థి పదవ తరగతి ఉపన్యాస పోటీలో మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొంది, జిల్లాకు ఎంపిక కావడం జరిగింది. ఇట్టి విద్యార్థులను ఇంచార్జ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.